# జైమిని Jaimini

**Astrological Bi-Linguval monthly e-magazine**

*(Available in 'Telugu' and 'English' languages)*

**March, 2018**





# Jaimini

## Astrological Bi-lingual Monthly eMagazine

## Telugu & English

**Founder Editor-** Sampath kumar Medavarapu

**Editor-** Shanmukha Teli

**Volume-1 ; Issue-9** | **07-03-2018** | **సంపుటి- 1సంచిక-9**

श्लॊ॥ दशा प्रबन्धॆन विचिंतयॆत् दृढम्
दृढॆतरं चाऽष्टकवर्ग गॊचरैः
दृढाऽदृढं यॊगवशॆन चिंतयॆत्
इति त्रिधा जातक सूक्ष्म संग्रहः ॥

Dṛḍha karma can be Known by present **Daśā**

Adṛḍhakarmā by **Aṣṭakavarga-Gocāra** [Transit ],

Dṛḍhādṛḍhakarmā by **Yoga**.

Thus the micro level technique of the predictions.

**All published articles will become automatically copyrighted to the Jaimini Bi-lingual Monthly eMagazine Telugu & English, unless otherwise stated.**

# Jaimini

## Astrological Bi-lingual

## Monthly eMagazine

## Telugu & English

www.jaimini.org

sampathkumar57@gmail.com

Volume-1 ; Issue-9 Mar 2018

Editors-

Sampath kumar Medavarapu – Shanmukha Teli

Panel of Scholars

1-Dileep .T

2-Guru Rajesh.K

3-YVLN Prasad

4-Chandrasekhar Rao.CH

5-Viswnath .N

6-SatyaRao.P

7-kedar.T

8-Nirmala Devi.K

9-Dr. Sunadari Prakhya

10-Kamala Devi.N

11-Nanaji Patnaik

12-P.V.Ramana

CONTENTS

1-సంపాదకీయం- సంపత్ కుమార్ .M

2- జాతక సార సంగ్రహం-సంపత్ కుమార్.M

3-40th - दिव्य लग्न दशा

Divya Lagna Dasa

-Sampath kumar Medavarapu

## సంపాదకీయం Editorial

"పదనాథాంశ దశ" నా గురువుగారైన శ్రీ వేమూరి రామమూర్తి శాస్త్రి గారు చాలా అధికంగా ఉపయోగించేవారు. ఈ దశా విధానము "జ్యోతిష ఫలరత్నమాల"లో 3 శ్లోకాలలో శ్రీ కృష్ణమిశ్రుడు మాత్రమే చెప్పినాడు.కల్పలతలోకూడా చెప్పబడలేదు. ఈ దశా విధానమునకు "పృథక్ క్రమం" వాడాలని గ్రంథంలో నిర్దేశించడం జరిగింది. కానీ గురువుగారు "పదక్రమం పేరుగా" ఉపయోగించేవారు,అద్భుతమైన ఫలితాలు చెప్పేవారు. సంపత్ కుమార్ ఈ విషయమై రెండు విధానములనూ పరిశీలించి గ్రంథములోచెప్పిన "పదక్రమమే' ఫలితము చెప్పటకు చాలా సులభముగాఉన్నదని గ్రహించడం జరిగింది.

త్వరలో ఈ దశపై ఒక పుస్తకం అనేక ఉదాహరణజాతకములతో వ్రాయబడుచున్నది ఇందుకు ప్రోత్సహించిన ICAS ప్రసాద్ [HYD] గారికి ఆశీస్సులు......................

భాగాధికగ్రహమూ, ఆత్మకారకుడని రెండు విధాల వేయడం ఉత్తమమనీ ,జైమిని పంచమాధ్యాయం వల్ల నాకు రూఢి అయినది. మే నెలనుండి "జైమిని" English-తెలుగు శిక్షణ మూడవ బ్యాచ్ , జూన్ నెలనుండి "తమిళ" లో జైమిని శిక్షణ వాట్సాప్ గ్రూప్ లో మొదలవుతుంది.

Argala system is an unichque tool for predicting events in an easy manner. , Verify the

1-Darargala- 4-2-11; 2-Kamargala[ Un-obstructive linchpin]-3;

3-Trkonargala-5-9;For Ketu we have to verfy in reverse manner. It is very useful and easy to predict events accurately.

Readers are requested to write articles on Jaimini system.

From May-2018 , there will bw whatsapp teaching ,Jaimini system in English – Hind and Tamil. Interested students may contact this email.

Sampathkumar57@gmail.com


స్వస్తి

25-02-2018; Sampath kumar.M

Un-published *5th Chapter* of "Upadesa Sutras"

This 5th Chapter taken from Sri Ravindra Bhgavat, which was came to his hands from Sri Mathura Krishnamurthy Sastry garu and himself got from his Guru Sri Sripada Venkataramana Daivajna.

First time this 5th Chapter being coming in to light with "*Sampathkaree*" English translation



"*Sampathkaree*" English translation by Sampath kumar.M


5th Chapter in Jaimini "Upadesa Sutra"

Will be continued from next Issue………

we regret for break of this serial.

# INDIA's Mahadasa From To

| | | |
|---|---|---|
| Saturn | 1946-07-21 | 1965-07-21 |
| Mercury | 1965-07-21 | 1982-07-21 |
| Ketu | 1982-07-21 | 1989-07-21 |
| Venus | 1989-07-21 | 2009-07-21 |
| Sun | 2009-07-21 | 2015-07-21 |
| Moon | 2015-07-21 | 2025-07-21 |
| Mars | 2025-07-21 | 2032-07-21 |
| Rahu | 2032-07-21 | 2050-07-21 |
| Jupiter | 2050-07-21 | 2066-07-21 |


శ్రీ రాఘవభట్టు విరచిత
జైమిని సూత్రభాష్యమ్
( జాతకసార సంగ్రహం )
12 ఆయుర్దాయ దశలు - ఉదాహరణలతో
బ్రహ్మశ్రీ మేడవరపు సంపత్ కుమార్
M.A సంస్కృతం
ప్రింట్ బుక్ కావలసినవారు
మోహన్‌పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం,
రాజమహేంద్రవరం - 533101.
ఫోన్ : 0883 - 2462565, సెల్ : 9032462565
వెల :
200/-

*Good Luck*

# గొట్టుముక్కల రాఘవభట్టు [ క్రీ॥శ॥ 1704 ]

## విరచిత

# జాతకసార సంగ్రహమ్ { ఆయుర్దాయ పరిచ్ఛేదమ్}

**గత సంచిక తరువాయి భాగం..................................**

| దశపేరు | బలమైనప్రారంభ రాశి | మరణరాశి | అంతర్దశారాశి +విశేషం |
|---|---|---|---|
| 1 హోరాదశ | లగ్నం | 6వఅధిపతి ఉన్నరాశి | భాగాధిక గ్రహం నుండి 3-6-8-12 రాశులు |
| 2 దర్పణ దశ | లగ్నం బేసిఅయితే లగ్నంనుండి సరిఅయితే అభి ముఖరాశినుండి | 8వ రాశిలో – ద్వార-బాహ్య రాశులలో | |
| 3 శూలదశ | 1-7లలో బలమైనది | రుద్రగ్రహ కోణరాశిలో | |
| 4 మహేశ్వర దశ | బ్రహ్మగ్రహము నుండి ఉదయ క్రమం | మహేశ్వరుడున్న రాశి/భాగ్యాధి కునికి 8-12 | |
| 5 ఆత్మనాడీ దశ | లగ్నం నుండి ప్రకృతి చక్రరీత్యా | 1-7 లకు అష్టమాధిపతులలో బలవంతుడున్న | |
| 6 స్థిర దశ | బ్రహ్మగ్రహంనుండి ఉదయచక్రక్రమం | శుభులచే చూడబడినరాశి | |
| 7 వర్ణద దశ | విశేష నియమాలు | వర్ణదరాశికి కోణరాశులు | |
| 8 చరపర్యాయదశ | 1-7 లలో బలమైనది | ప్రారంభరాశికి 6-8-12రాశులు | |
| 9 ఆత్మనోభావపాంశ | 8వ అధిపతి ఉన్నరాశి నుండి | 8వ అధిపతి చూసినరాశి | చంద్రుడు 6-8-12 ఉంటే, అక్కడినుండే 8వఅధిపతినిర్ణయం చేయాలి |
| 10 జాయా భావప | 8వ అధిపతిఉన్న రాశి నుండి ప్రకృతిచక్రక్రమం | | చంద్రుడు ఒక్కడే 12లోవుంటే, అక్కడి నుండే 8వ అధిపతిని నిర్ణయించాలి. |
| 11 ఆత్మాంశభావపాంశ | భాగాధిక గ్రహం ఉన్నరాశి నుండి ప్రకృతిచక్రరీత్యా | 8వ అధిపతి చూసిన రాశిదశ | చంద్రుడుసమరాశిలో ఉంటే,4వ అధిపతి ఉన్నరాశినుండి దశప్రా॥ |
| 12 ద్రేక్కాణదశ | 8వ స్థానంనుండి ప్రదక్షిణ క్రమం | | |

## ఆయుర్దశలలో తల్లి - దండ్రులమరణం

12 ఆయుర్దశలలో, ముఖ్యంగా మూడుదశలు 1 శూలదశ 2 వర్ణ దశ 3 ద్రేక్కాణ దశలలో జాతకుని / జాతకురాలి తల్లిదండ్రుల మరణము, కళత్ర మరణము, సోదర / సోదరీ మరణము మొ॥ విషయములు సప్రమాణముగా నిరూపించబడినవి.

మరణ విషయమేకాకుండా మరణించు ప్రదేశమూ, మరణ కారణములు కూడా ఉల్లేఖించబడ్డాయి.

## మరికొన్ని విశేషములు

బ్రహ్మగ్రహ నిర్ణయం చాలా చక్కగా సోదాహరణముగా చెప్పబడింది. శని బ్రహ్మ అయితే, విశేష నియమములు ఏవి? రుద్రగ్రహ నిర్ణయం - సరళశైలిలో వివరించబడింది.

"ఆత్మనోభావపాంశ" దశలో పదక్రమం అష్టమనిర్ణయ విశేష నియమాలు, మరణమాసం, మరణదినం "నిర్యాణ చంద్ర" శీర్షికలో విపులంగా చెప్పడం జరిగింది.

దర్పణ దశలో పదక్రమం పృథక్‌క్రమం ఇత్యాది విషయాలు, ద్వార బాహ్యరాశుల కల్పన, అష్టమస్థాన నిర్ణయం, అభిముఖ రాశుల నిర్ణయం వివరించడం జరిగింది.

## ఉదాహరణ జాతకంలో మరణ విశ్లేషణ

శ్రీరాఘవభట్టు ఒకే జాతకమును 12 రకాల ఆయుర్దాయ దశలకు ఉదాహరణగా స్వీకరించి విశ్లేషించాడు. ఆ జాతకమును స్థూలంగా ఒక పట్టికద్వారా మరణకాల రాశి దశ / అంతర్దశలు వివరిస్తాను.


| రాశి దశ | మరణకాల రాశి దశ | మరణకాల అంతర్దశ | విశ్లేషణ |
|---|---|---|---|
| 1 హోరాదశ | వృషభం | వృశ్చికం | |
| 2 దర్పణ దశ | తుల | మేష | |
| 3 శూలదశ | తుల | మిధునం | |
| 4 మహేశ్వర దశ | తుల | ధనుస్సు | |
| 5 ఆత్మనాడీ దశ | వృషభం | | |
| 6 స్థిర దశ | కన్య | తుల | |
| 7 వర్ణద దశ | మిధునం | మిధునం | |
| | | | వర్ణద రాశి కన్య; వర్ణదరాశికి త్రికోణ రాశిలో మరణం జరగాలి. అది వృషభం. అప్పటికి 82 సం॥లు కాని జాతకుడు 89వ ఏట, మిధున దశలో మరణించాడు. వర్ణదరాశి అధిపతి బుధుడు స్వక్షేత్రం వల్ల ఏకరాశి వృద్ధి జరిగింది. |
| 8 చరపర్యాయదశ | తుల | వృషభ | |
| 9 ఆత్మనోభావపాంశ | వృషభం | | చంద్రదృష్ట మేషరాశి వరకూ దశ కట్టాలి. అప్పటికి 86సం॥ కాని 89 సం॥ జీవించాడు. వృషభంలో మరణం కలిగింది. బహుశా, చంద్రరాశిలో వున్న శుక్రరాశి అవడంవల్ల కాబోలు. |
| 10 జాయా భావప | తుల | మేష | 8వ అధిపతి చంద్రుని దృష్టి పడిన తులా / మేషములు, రెండు కేతులు రాహువులతో కూడియున్నవి. |
| 11 ఆత్మాంశభావపాంశ | కుంభం | కర్కాటక | అష్టమరాశి వృషభం (పదక్రమ రీత్యా) అష్టమాధిపతి శుక్రదృష్టి కుంభ రాశిపై పడినది. |
| 12 ద్రేక్కాణదశ | కర్కాటకం | ధనుస్సు | అష్టమాధిపతి =రవి (ప్రకృతి చక్ర రీత్యా చూసిన రాశి కర్కాటకం. 6వఅధిపతి శుక్రుడు అక్కడ మాందితో కలసియున్నాడు. |


# బ్రహ్మ గ్రహ నిర్ణయం

బ్రహ్మగ్రహం నుండి ప్రారంభం అయ్యే దశలు 2 ఉన్నాయి. 1 బ్రహ్మ మహేశ్వర దశ; 2. స్థిరదశ; ముందుగా బ్రహ్మ గ్రహం ఎలా నిర్ణయించాలో రాఘవభట్టు విధానం చెప్పి రెండు ఉదాహరణలు ఇస్తాను.

ముందుగా లగ్న, సప్తమాల్లో బలమైన రాశిని నిర్ణయించాలి. దానికి వెనుక నున్న బేసి రాశిలో అవ్యవహితంగా (మధ్యలో ఖాళీ లేకుండా) వున్న గ్రహం బ్రహ్మ గ్రహమగును.


ఇక్కడ,బలమైన రాశిని నిర్ణయించిన పిమ్మట ప్రకృతి చక్రరీత్యా వెనుక రాశిని నిర్ణయించాలి. రాఘవభట్టు ఇచ్చిన ఉదాహరణ జాతకంతో వివరిస్తాను.





లగ్నం = మీనం; లగ్న సప్తమాల్లో బలమైనది సప్తమం. దీనికి సప్తమానికి (కన్యారాశి) ప్రకృతి చక్రరీత్యా వెనుక రాశులలో 11వ రాశి వృశ్చికం అయినది. అది బేసి సంఖ్యారాశి; ఆ రాశిలో శని ఉన్నాడు, కనుక శని బ్రహ్మ గ్రహము అయినాడు. ఇచ్చట రాశులను సహజ బేసి సరి రాశులుగా స్వీకరించరాదు.

**మరొక ఉదాహరణ-శ్రీ నరేంద్రమోడి 1950.9.17**








శ్రీ నరేంద్రమోడి జాతకంలో, లగ్నం=వృశ్చికం; లగ్న సప్తమాల్లో బల మైనది లగ్నం=వృశ్చికం; ఇది సరిరాశి కనుక ప్రకృతి చక్ర రీత్యా వెనుక రాశులలో 9వ రాశిలో రాహువు వున్నాడు. కనుక రాహువు బ్రహ్మ గ్రహ మగును.

## వెనుక బేసి రాశిలో గ్రహము లేనిచో

ఏదైనా జాతకములో లగ్న సప్తమాల్లో బలమైన రాశికి వెనుక బేసి రాశిలో అనగా 11 లేదా 9లో గ్రహములు లేకపోయినచో, జైమిని మహర్షి చెప్పిన రెండవ బ్రహ్మ నిర్ణయ సూత్రమునుబట్టి, భాగాధిక గ్రహమునకు అష్టమ రాశిలో ఉన్న గ్రహము బ్రహ్మ అగును. గ్రహములేనిచో అష్టమాధి పతియే బ్రహ్మ గ్రహమగును. ఈ అష్టమం ప్రకృతి చక్రరీత్యా చూడాలి. రెండు మూడు గ్రహములున్నచో వారిలో భాగాధికుడే బ్రహ్మఅగును.

**ఉదాహరణ – సంపత్‌కుమార్ M.**




లగ్నం=వృశ్చికం; లగ్నసప్తమాల్లో బలమైనది,సప్తమం=వృషభం, ఈ రాశికి ప్రకృతి చక్రరీత్యా బేసి రాశులలో వెనుక 11–9 స్థానములలో ఏ గ్రహమూ లేదు. కనుక "స్వభావేశో భావస్థః" అను రెండవ బ్రహ్మ నిర్ణయ సూత్ర రీత్యా భాగాధిక గ్రహమునకు ప్రకృతి చక్రరీత్యా అష్టమంలో ఉన్న గ్రహంగానీ, అష్టమాధిపతిగాని బ్రహ్మ అగును. అందుచేత భాగాధికుడైన గురునకు అష్టమంలో గ్రహములేదు. అష్టమాధిపతి గురుడే బ్రహ్మగ్రహమై నాడు.

## విమర్శ

బ్రహ్మగ్రహనిర్ణయంలో సూత్రకారునికీ వ్యాఖ్యాతలకూ మత భేదమున్నది. బ్రహ్మను నిర్ణయించుటకు చెప్పిన సూత్రము.

"ప్రభు–భావ–వైరీశప్రాణీ,పితృలాభ ప్రాణ్యనుచరో విషమస్థో బ్రహ్మా; 2–1–49 అనునది.

**ఈ సూత్రములో రాఘవభట్టు "ప్రభుభావవైరీశ ప్రాణీ" అనునది గ్రహించలేదు. దీని అర్థము 6–8–12 అధిపతులని అర్థము; వ్యాఖ్యాతలలో సోమనాథుడు (కల్పలత) అళిసింగనార్యుడు (జాతకరాజం) నరసింహసూరి (జైమిని సూత్రార్థ ప్రకాశిక) కూడా దీనిని గ్రహించలేదు. బ్రహ్మ నిర్ణయం సరళీకరించారు.**

శ్లో॥ లగ్న సప్తమయోర్మధ్యే యో రాశి ప్రబలస్తతః
పశ్చాత్తనోజరాశిస్థః స బ్రహ్మ పరికీర్తితః ॥ – జాతకరాజమ్

శ్లో॥ నిరూప్యతే బ్రహ్మాత్ర చాయుర్దాయోపయోగతః
లగ్న సప్తమయోః ప్రాణీ యస్తస్మాద్విషమ స్థితః ।
గ్రహో భవతి స బ్రహ్మ విషమస్థాన సంశ్రయాత్
రాహుర్మందోఽథవా కేతుః బ్రహ్మాచేద్బ్రహ్మణస్తతః ।
అష్టమేశో మారకః స్యాద్బహుత్వే బలవాన్ భవేత్ ॥
అస్మిన్ పక్షే రాహుకేతూ బలహీనౌ తు మారకౌ ।
బ్రహ్మస్థానే బహుత్వేతు బ్రహ్మ భాగాధికో భవేత్ ॥

**అని, బ్రహ్మగ్రహ నిర్ణయం చేశారు. పై శ్లోకంలో శని–రాహు–కేతువులలో ఎవరు బ్రహ్మ అయినా, వారికి అష్టమాధిపతి జాతకునికి మారకుడవుతాడని చెప్పబడింది. రాహు–కేతువులు బలహీనులైతే వారే మారకం చేస్తారు.**

**బ్రహ్మ గ్రహములు రెండు లేదా మూడు ఆ రాశిలో ఉన్నపుడు, ఏ గ్రహమునకు అధికభాగలు వచ్చినవో ఆ భాగాధిక గ్రహమే బ్రహ్మ అగునని చెప్పబడింది.**

**సూత్రకారుడు సుబోధినీ వ్యాఖ్యాత, చెప్పిన బ్రహ్మ నిర్ణయ విధానమును (మూడు విధములు) రాఘవభట్టు గ్రహించలేదు.**

**కొందరి అభిప్రాయ రీత్యా, కేతువునకు బ్రహ్మత్వముగాని, భాగాధిక కారకత్వముగాని, ఆత్మకారకత్వము గాని రాదు.**

# రెండవ బ్రహ్మ

లగ్న-సప్తమములలో బలమైనరాశికి, వెనుక బేసి రాశిలో ప్రకృతి చక్ర రీత్యా గ్రహములు ఏమీలేనపుడు, బ్రహ్మత్వము ఏ గ్రహమునకూ రానిచో "బ్రహ్మ స్వభావేశోభావస్థః 2-1-51 అను సూత్రరీత్యా ఆత్మకారకునికి అష్టమంలో ఉన్న గ్రహముగాని, గ్రహములేనిచో అష్టమాధిపతిగాని బ్రహ్మ అగును. ఇది సూత్ర సమ్మతముగా రెండవ పక్షముగా గ్రహించవచ్చును.

సంపత్‌కుమార్ జాతకములో, బలమైన సప్తమమునకు వెనుక ప్రకృతి చక్రరీత్యా బేసి రాశిలో గ్రహములు లేకపోవుటచేత, రెండవ పక్షములో ఆత్మకారకుడైన గురునికి అష్టమాధిపతి అయిన గురుడే బ్రహ్మ అగుచున్నాడు. అనగా మహేశ్వరుడే బ్రహ్మ అగుచున్నాడు.

# ఉదాహరణ విషయం

రాఘవభట్టు 12 ఆయుర్దాయ దశలకూ ఒకే జాతకమును ఉదాహరణగా ఇచ్చుటలో ఒక విశేషము కలదు. దీర్ఘ-మధ్య-అల్పాయువులు-నిర్ణయించిన పిదప 12 రకముల ఆయుర్దశలలో ఒక జాతకమును విశ్లేషించినచో అధిక దశలతో సరిపోయిన ఒకే మరణకాలము నిశ్చయముగా ఆయుస్సమాప్తిని సూచించును.

అందుచేతనే ఈ అనువాద గ్రంథములో అన్ని 12 ఆయుర్దాయ దశలకు, ఒకే జాతకమును పరిశీలించడం జరిగింది. అదేవిధముగా, అన్ని దశలకూ భవిష్యత్ మరణ కాల నిర్ణయమునకు ఉదాహరణగా "సంపత్ కుమార్" జాతకం విశ్లేషించడం జరిగింది. సంతృప్తి నిచ్చింది.

అందుచేతనే ఒక్కొక్క దశకూ, అనేక ఉదాహరణలవల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని భావించాను. కొందరు ఆయుర్దశా సూత్రములకు సరిపోయిన "జాతక ముల"నే ఉదాహరణలుగా ఇస్తారు. అందుకు విరుద్ధముగా జరగని వాటిని ప్రస్తావించరు. ఇది సాధారణంగా జరిగేదే.

కనుక, ఒకే జాతకాన్ని తీసుకొని, ఆ 12 రకాల దశలకూ ఎలా సరిపోయిందో విశ్లేషించాను. భవిష్యత్ తెలుసుకొనే విధానంలో, వీటిని ఎలా ఉపయోగించాలో భవిష్యత్ మరణకాల విశ్లేషణ చక్కగా తెలియజేస్తుంది.

సశేషం....

**300 ₹**


श्री सोमनाथ विरचिता
"ज्योतिष कल्पलता" जैमिनि सूत्रभाष्यम्
1-2-3 Chapters and 1st Quarter of 4th Chapter
Somantha's Sanskrit Commentary on "Jaimini Sutras"
[English Translation with Sanskrit Text]
By
Sampath kumar Medavarapu

# రాజకీయాల్లో రాణింపు-

## శుక్ర- చంద్రుల పాత్ర

-సంపత్ కుమార్ మేడవరపు

రాజకీయాలలో రాణించే జాతకులకు ముఖ్యంగా చంద్ర- శుక్ర గ్రహముల, బలం-స్థితి బాగుండాలి.

జైమిని మహర్షి ఇందుకు ఐదు సూత్రాలు చెప్పారు. వాటిని వివరించి ఆ తరువాత నా పరిశోధనాంశం తెలియజేస్తాను.

**1-రాజకీయా: కామిన: శతేంద్రియాశ్చ శుక్రే 1-2-1**

తాత్పర్యం- శుక్రుడు, కారకాంశలోఉంటే రాజకీయ నాయకుడు అవుతాడు.

**2-శుక్ర-చంద్రయో మిథో దృష్టయో: సింహస్థయోర్యానవంత: 1-3-24**

తాత్పర్యం- శుక్రుడు-చంద్రుడు , పరస్పరం చూచుకున్నా, 3 వ స్థానంలో ఉన్నా, ప్రభుత్వ వాహనాల్లో తిరుగుతాడు.

**3-స్వభాగ్య-దార-మాతృభావ సమేషుశుభేషు రాజాన: 1-3-30**

తాత్పర్యం- శుక్రుడు , ఆత్మకారకునికి, 2-4-5 స్థానములలో ఉన్నా రాజకీయనాయకుడు.

**4-మాతరి[5] గురౌ-శుక్రే-చంద్రే వా రాజకీయా: 1-3-35**

తాత్పర్యం- శుక్రుడు –గురుడు-చంద్రుడు, 5 వ స్థానంలోఉన్నా రాజకీయనాయకుడు అవుతాడు

**5-స్వదారగయో: శుక్ర-చంద్రయో: రాజచిహ్నాని 1-3-44**

తాత్పర్యం- శుక్రుడు-చంద్రుడు, ఆత్మకారకునికి, 4 లో ఉన్నా రాజకీయనాయకుడు.

ముందుగా రాజ్యపదం కట్టాలి. ఆతరువాత లగ్నం నుంచి శుక్ర-చంద్రుల స్థితి పరిశీలించాలి.

ఉదాహరణ- **శ్రీ పి.వి.నరసింహారావు**, రాజ్యపదం= మిథునం- వర్గోత్తమం;

లగ్నాత్ శుక్రుడు=8 లో + కేతువుతో; చంద్రుడు= 7 లో

8-7 = రాజ్య పదానికి 10-11 స్థితి.

**2-సోనియా గాంధి**- రాజ్యపదం=సింహం=

లగ్నాత్ శుక్రుడు=4 లో + గురువుతో; చంద్రుడు= 12 లో

| జాతకుడు | రాజ్యపదం | శుక్రుడు | చంద్రుడు | Remark | యోగం |
|---|---|---|---|---|---|
| **1-శ్రీ పి.వి.నరసింహ రావు** | మిథునం | 8 | 7 | 8-12 అధిపతులు విపరీత రాజయోగం | రాజ్యపద స్థితి వర్గోత్తమం |
| 2-A.B.వాజ్ పేయ్ | మేషం | 1 | 1 | | |
| 3-జయలలిత | కన్య | 10 | 3 | | |
| 4-N.T.R | మకరం | 7 | 1 | | |
| 5-కరుణానిధి | కటకం | 11 | 10 | | |
| 6-నెహ్రూ | కుంభం | 4 | 1 | | |
| 7-ఇందిదిరాగాంధి | ధనుస్ | 6 | 7 | | Cruel death |
| 8-రాజీవ్ గాంధి | వృశ్చికం | 1 | 1 | లగ్నంలో 8-12 అధిపులు | Cruel death |
| 9-రాహుల్ గాంధి | వృషభం | 2 | 6 | No P.M Yoga | |
| 10-వి.పి.సింగ్ | ధనుస్ | 11 | 4 | | |
| 11-చంద్ర శేఖర్ | కన్య | 2 | 7 | | |
| 12-సంజయ్ గాంధి | కటకం | 10 | 8 | | Cruel death |
| 13-లాల్ బహదూర్ | తుల | 12 | 8 | | Misterius |
| 14-మన్మోహన్ | కన్య | 8 | 8 | | |
| 15-Y.S.R | మేషం | 7 | 12 | | Cruel death |
| 16-Jagan Y.S | మేషం | 3 | 10 | | |
| 17-K.C.R | కటకం | 11 | 4 | | |
| 18-ప్రియాంకా | కన్య | 9 | 6 | No P.M Yoga | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 19నరేంద్ర మోడి | తుల | 10 | 1 | | |
| 20-చెన్నా రెడ్డి | మీనం | 5 | 9 | | |
| 21-చంద్రబాబు | మీనం | 7 | 10 | | |
| 22-రజనీకాంత్ | వృషభం | 5 | 6 | No C.M Yoga | |
| 23-కృష్ణ | కటకం | 11 | 9 | | |
| 24-అద్వానీ | ధనుస్ | 11 | 6 | No P.M Yoga | |
| 25-అమితాబ్ | కటకం | 8 | 9 | | |
| 26-గాంధి | మేషం | 1 | 10 | | |
| 27-చిరంజీవి | వృశ్చికం | 11 | 12 | | |

**చంద్రుడు 6-8-12 లో ఉన్న ఏ జాతకులూ , రాజకీయంగా**

**అత్యున్నత పదవులలో రాణించలేదు.**

స్వస్తి

# *Jaimini*

teaching

in

*Tamil language*

**ஜெயமினித்தில் எல்லம் விஷயம்கல்**

**நான் கற்பிப்பேன்**

**ஆர்வமுள்ள மாணவர்கள் சேர**

**2 மாதங்கள் நிச்சயமாக**

**கட்டணம் 10.000 *r / s* ஆகும்**

# 40th - दिव्य लग्न दशा

## Divya Lagna Dasa

-Sampath kumar Medavarapu

श्लो॥ लग्नं नराणामिदमेव योज्यम्
प्रायः प्रभूणां न च पामराणाम् ।
दशास्च तस्मादिद्विविधा च योज्याः
कदाऽपि नो याति मृषापदं नः ॥

*ज्योतिष फलरत्नमाला 13-25*

I want to explain all **70** Dasas of Jaimini system with textual evidence as possible as available. Previously चर नवांश दशा explained as **39th Dasa** { *Sep ; Jaimini Magazine - 29 page* }

This Divya Lagna Dasa is meant for royal births , not for ordinary people. This is in 2 types-

This Divya lagna Dasa starts from Divya lagna Sign,

### *How to calculate Divya Lagna*

Before taking its calculation, Yogad planet should be determined.

A Planet is said to be Yogad planet if it aspects the Janma Lagna, either in the Rasi, Drekkaan and Navamsa Charts OR in the Rasi and Navamsa charts, OR

in the Rasi and Drekkaana charts.

Keval planet is the one which aspects the Janma Lagna only in Rasi chart.

Now to calculate the Divya Lagna -

Add the degrees and minutes (leaving the Rasi) for both the Lord of Lagna and Yogad Planet. The sum, after dividing by 12 if necessary, gives the Divya Lagna.

If there is no Yogad planet, take the Keval planet. Moon will be considered if both (Yogad and Kevala) are absent in the chart.

This Lagna is used only in the horoscopes with Raaj Yog.

## Dasa years

its sign years will be नाथान्ताः समाः प्रायेण

From Sign to it's sign lord's posited sign. If in 7th from it's sign , then Dasa years will be 10. If exalted 12 years.

1- श्लो ॥ तत्सप्तम स्थान विभोर्विपश्चित्

द्रेक्काणमालोक्य विशिष्टबुद्धिः।

तस्मिन् शुभे स्वोच्च खगेन दृष्टे

वदेत्तदानीमपि राजयोगम्॥

-If any benefic planet is posited in the Drekkana of the 7th lord of the Divya Lagna or any exalted planet- Raja yoga confirms.

2- श्लो॥ नीचेन दृष्टेप्यशुभेन युक्ते। भवेद्दरिद्रः कुमतिः कुशीलः।

मिश्रेण मिश्रं बलनिर्णयेन बला बलज्ज्ञास्समुदाहरन्ति॥

-If above planet is aspected by any debilitated or malefic planet, then that native will be popper – sadist – bad character person.

3-श्लो॥ लग्नेशितुः सप्तम नायकस्य स्फुटंसुधीः पूर्वपदेव वीक्ष्य।

प्रकल्प्य लग्नं शुभखेचरेन्द्रैः दृष्टे शुभं राशि वशात् ॥

- Add the degrees of Divya Asc and 7th lord degrees and make it as an Asc , if any benefic planet is aspects that Asc very good results will occur.

4- श्लो॥ द्रेक्काणतः तस्यहि लोकमाहुः तदव विवेचना स्यात्।

जयं विशेषोऽत्र दृगाणमेव प्रकल्प्य लग्नं एव भावान्॥

-Drekkana reveals the world affairs-
D-9 will reveal the God or Goddess.
Conceder the Drekkana as an Asc , and verify the results from that Asc.

5-श्लो॥ विचारयेद् लग्नवदेव धीमान् फलानि राज्ञां प्रवदेत् सभासु।

तस्मिन्नवौ स्यात् परमेशलोकः शुभेन दृष्टेऽप्यशुभ्न हीनः॥

-Astrologer should say his prognostications in assembly by verifying the Divya Asc, if there is Sun and aspected by benefic planet the native will attain celestial world, if aspected by malefic then result is reveres.

**Deities & Planets**

6-श्लो॥ चन्द्रेण पूर्णेन तदुच्चनाथस्योक्तंफलं भूमिसुतस्य लोकम्।

पाताळमाहुः विधुजस्य लोकं धातुःगुरोः सांबशिवस्य लोकम्॥

7-शुक्रेण गन्धर्व पदंशनौ तु बुधर्षगे विशणुपदं निवासः।
कॆतुस्तु कैवल्य फलप्रदाता राहोस्तु नित्यं निरयं वदन्ति॥

-Moon= Gandharva abode;
Mars= under world
Mercury= Brahma world
Jup= Kalasam
Venus=Gandharva abode
Sat in Merc house =Vaikuntham
Kethu= Liberation
Rahu= Birth again.

8- श्लो॥ संक्षेपतः प्रोक्तमिदं नराणां बलानुगुण्येन वदेद्यदार्थम्।
योगप्रदो लग्नपतेर्यदि स्यात् केंद्र-त्रिकोनोपचयेषु विद्वान् ॥

9- वदेत्तदनीमपि राजयोगं विपर्यये स्याद् मनुजो दरिद्रः।
प्रायं प्रभूणामिदमेव दृश्यं संवादतो योज्यमिदं विलग्नात्॥

10- व्ययॆ तृतीयाष्टमनायकश्चेत् य़ोगप्रदो दुष्टफलप्रदाता।
अंशाद् दृगाणादपि लग्ननेतुः सुस्थान संस्थो यदि योगदाता॥

This is the brief of all predictive regulations. If Yogada planet is posited in Kendra and Trikona the native will enjoy all worldly matters, otherwise not. Generally this is meant for royal births only, Verify with other Dasa systems and then say accurately.

If 3rd and 8th lords are posited in 12th , give Yoga and also some bad results. If Divya Asc lord is posited in good signs from Drekkana and Navamsa [D-9] then he bestow the RajaYoga.

*To be continued..............................*